



# స్వర్ణభారతిలో సంబురంగా స్నాతకోత్సవం

**చిన్నారుల్లో స్ఫూర్తిని నింపేలా వేడుకలు**



- ప్రత్యేక వస్త్రధారణతో చూడముచ్చటగా సందడి చేసిన చిన్నారులు
- ముఖ్య అతిథిగా హాజరైన కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి
- పాఠశాలతో తనకున్న 12ఏండ్ల అనుభవాలను గుర్తు చేసుకున్న సీతాలక్ష్మి
- లక్షకు పైగా జనాభాకు బాస్‌గా పనిచేసినా ఈ పాఠశాలకు వస్తే నేనూ ఒక టీచర్‌నే..
- పాఠశాలను సొంత ఇంటిలా భావించి ప్రతి ఒక్కరూ పనిచేయాలి..
- ప్రతిభ చూపిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికేట్స్ అందజేత





**శామ్, ఏప్రిల్ 17(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణ పరిధిలోని రామవరంలో గల స్వర్ణభారతి పాఠశాలలో ఎల్‌కెజీ, యూకేజి, ఫస్ట్ క్లాస్ ముగించుకుని పై తరగతలకు వెళ్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన స్నాతకోత్సవ వేడుకలు ఎంతో సంబురంగా జరిగాయి. చిన్నారుల్లో స్ఫూర్తిని నింపేలా ఎంతో రంగరంగ వైభవంగా స్నాతకోత్సవ కార్యక్రమం జరిగినది. స్నాతకోత్సవ ప్రత్యేక వస్త్రధారణతో చిన్నారులు చూడముచ్చటగా సందడి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం తాజా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి హాజరయ్యారు. స్వర్ణభారతి పాఠశాలతో తనకున్న 12ఏండ్ల అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ.. దాదాపు లక్షకు పైగా జనాభాకు చైర్‌పర్సన్‌గా పనిచేసినా స్వర్ణభారతి పాఠశాల ప్రాంగణంలోకి వస్తే తాను ఒక టీచర్‌గానే భావిస్తానని, ప్రతి ఒక్క టీచర్ పాఠశాలను సొంత ఇంటిలా భావించి పనిచేయాలని, ఈ పాఠశాలలో విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు ఎంతో నిబద్దతతో పనిచేసే స్టాఫ్ ఉన్నారని తెలిపారు. విద్యార్థులకు పంచాల్సింది ఆస్తులు కాదని, వారికి మంచి చదువును అందించగలిగాలని, వారిని భావిభారత పౌరులుగా తయారు చేయాలంటే ఉత్తమమైన విద్యతోనే సాధ్యమన్నారు. స్వర్ణభారతి పాఠశాల అంటే విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందించేందుకు పనిచేసే కర్మాగారం అన్నారు. ఈ పాఠశాల కోసం 12 ఏండ్ల పాటు ఎంతో కష్టపడి పనిచేశానని, చిన్నారులు నడిచే మెట్ల మీద చిన్న ఇసుక రేణువు కూడా లేకుండా పరిశుభ్రంగా ఉంచేందుకు నిరంతరం పాటుపడే వాళ్లమని, స్వర్ణభారతి పాఠశాల తన జీవితంలో ఎన్నో మరిచిపోలేని జ్ఞాపకాలను అందించిందన్నారు. తాను పనిచేసిన పాఠశాలకు ముఖ్య అతిథిగా హాజరుకావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. స్వర్ణ భారతి పాఠశాల ఎదుగుదలలో ఇక్కడ చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు కృషి కూడా ఎంతో ఉందని, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం చిన్నారుల డాన్స్ ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ శైలజ అధ్యక్ష వహించినారు. కరస్పాండెంట్ పి.రాహుల్, పిల్లల తల్లిదండ్రులు, స్కూల్ ఉపాధ్యాయులు, స్కూల్ స్టాఫ్ అందరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.





# శంకర్ మరణం బాధాకరం

- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు
- శంకర్ చిత్రపటానికి వనమా రాఘవ ఘన నివాళి

**శామ్, ఏప్రిల్ 17(కెరటం ప్రతినిధి)**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టిబిజికెఎస్ యూనియన్ నాయకులు రాచూరి శంకర్ మృతి చెందగా, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ హనుమాన్ బస్తీ నందు వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రాసూరి శంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వనమా రాఘవేందర్ రావు మాట్లాడుతూ టిబిజికెఎస్ యూనియన్ నాయకులు రాసూరి శంకర్ మృతి యూనియన్‌కు తీరని లోటని అన్నారు. నివాళ్లర్పించిన వారిలో వనమా రాఘవ వెంట ఉర్దూగర్ మాజీ చైర్మన్ అన్వర్ పాషా, మాజీ కౌన్సిలర్లు రుక్మాంధర్ బండారి, అంబుల వేణు, పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొందుగుల శ్రీధర్, నగేష హనుమాన్ బస్తి బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొని రాసూరి శంకర్ మృతికి సంతాపం తెలియజేశారు.